

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం

పెద్దవంగర, డిసెంబర్ 8: మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల శ్రీనివాస్–వసంత దంపతుల కుమారుడు కపిలేశ్వర్–హారిక వివాహం ఆదివారం జరిగింది. వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు సుధీర్‌కుమార్, సమ్మయ్య, షర్ఫుద్దీన్, రఘు, జమున, భిక్షపతి, సోమనరర్సయ్య, వెంకట్రామయ్య, రవి, హరీశ్‌యాదవ్, అనుదీప్ ఉన్నారు.

కిషన్‌నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

కిషన్‌నాయక్ సేవలు మరువలేనివి

కురవి, డిసెంబర్ 8: తన గెలుపు, ఓటమిలో తండ్రిలా వెన్నంటి ఉన్న తోడబుట్టిన అన్న గుగులోత్ కిషన్‌నాయక్ దూరమవడం తీరని లోటని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దతండాలో నిర్వహించిన కిషన్‌నాయక్ మొదటి సంవత్సరీకంలో ఆమె పాల్గొని, అన్నను తలచుకొని కన్నీటి పర్యంతమయ్యారు. కిషన్‌నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన రాజకీయ గురువుగా అన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో గుగులోత్ శ్రీరామ్, వనజ, రఘు, రాణాప్రతాప్, శ్రీకాంత్, జగదీశ్, మధుకర్‌రెడ్డి, బోడ శ్రీను, గుగులోత్ నెహ్రూ, అల్లూరి కిశోర్, బానోత్ భద్రు, బీ వెంకట్, మన్యప్యాట్నీ పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ, డిసెంబర్ 8: ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబాలను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆదివారం పరామర్శించారు. మండలంలోని చిల్లంచర్లకు చెందిన దుస్స కృష్ణ, అలువాల ఎల్లమ్మ, మురారి విజయ కుటుంబాలను రెడ్యానాయక్ పరామర్శించి ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జీ ఆశోక్‌రెడ్డి, వెంకన్న, రామ్‌సింగ్ ఉన్నారు.

రైతులపై బీజేపీ దమనకాండను ఆపాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: కనీస మద్దతు ధర చట్టం కోసం పోరాడుతున్న రైతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దమన కాండను ఆపాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భిక్షపతి, గౌని ఐలయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అనేక మంది రైతులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెట్టారని, వెంటనే రైతులపై నిర్బంధం లేకుండా చూడాలన్నారు. నేటి నుంచి నిర్వహించనున్న అసెంబ్లీ సమావేశాల్లో కౌలు రైతుల సమస్యలతోపాటు సమగ్ర పంటల బీమా పథకంపై సీఎం విధాన ప్రకటన చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో జరుగుతున్న అక్రమాలను వెంటనే అరికట్టాలన్నారు. సమావేశంలో సత్యనారాయణ, మురళీకృష్ణ, దేవేందర్, సాంబయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

SKY ASSOCIATES- WANTED
★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-332306

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, పక్కన మంత్రి సీతక్క, ఎంపీ, విప్, ఎమ్మెల్యేలు

మహబూబాబాద్ రూరల్/మరిపెడ, డిసెంబర్ 8: రాష్ట్రంలోని నిరు పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని యశోద గార్డెన్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్‌చైర్మన్ మధన్‌గోపాల్, పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పని సరిగా అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మరిపెడ మండల కేంద్రంలోని కొప్పర్ల బోడు గుట్టపై పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరా కోసం రూ.25.58 కోట్లతో 'అమృత్ 2.0' పథకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, ఎంపీ బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.5లక్షలతో ఇందిరమ్మ మోడల్‌హౌస్, ఇందిరాశక్తి క్యాంటీన్‌తోపాటు అబ్బయిపాలెంలో అంగన్‌వాడీ మోడల్ కేంద్రాన్ని ప్రారంభించి విద్యార్థులకు యూనిఫాం అందజేసి మాట్లాడారు. ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో నూతన కోర్టు ఏర్పాటు చేయాలని స్థానిక లాయర్లు మంత్రికి వినతిపత్రం అందించారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయిన నివేదికను మంత్రికి తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డీవో మధుసూదన్ రాజు, జిల్లా అధికారులు కిరణ్‌కుమార్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ మరియన్న, మెప్మా జయశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి గణేశ్, మున్సిపల్ కమిషనర్ కే నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చారిత్రక నిర్ణయం

కురవి: ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మించడం చారిత్రక నిర్ణయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని అయ్యగారిపల్లిలో 26 ఎకరాలలో సుమారు రూ.125 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే వీరబ్రహ్మచారి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి: మంత్రి సీతక్క

'ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రులందరూ మావోయిస్టులే' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనడం సరికాదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అన్నారు. మార్కెట్ కమిటీ పాలనవర్గ ప్రమాణస్వీకారానికి హాజరైన ఆమె అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మా ప్రభుత్వ క్యాబినెట్‌లో ఎవరు కూడా మావోయిస్టుల భావజాలం కలిగిన వారు లేరని, నేను ఒక్కదానిని మాత్రమే అందులో నుంచి వచ్చానని' పేర్కొన్నారు. కేంద్ర సహాయ మంత్రిగా ఉండి రాష్ట్ర క్యాబినెట్ మంత్రులపై ఇలా మాట్లాడిన బండి సంజయ్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ప్రస్తుతం బీజేపీలో కూడా ఈటల రాజేందర్, బోడిగే శోభ, పశ్చిమబెంగాల్‌లో అనేక మంది మావోయిస్టుల భావజాలం కలిగిన వారు ఉన్నారని, ప్రధాని మోదీ, అమిత్‌షాకు నచ్చిన విధంగా పాలన చేసుకోవచ్చు.. కానీ, ఇతరులు చేస్తే తప్పుగా కనబడుతుందా..? అని ప్రశ్నించారు.

ప్రమాణ స్వీకారం రోజే గిరిజన చైర్మన్‌కు అవమానం..!

- ఫ్లెక్సీపై కనబడని చైర్మన్ సుధాకర్ ఫొటో..
- ఇదేమిటని చర్చించుకున్న ప్రముఖులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌కు తన పదవి ప్రమాణ స్వీకారం రోజునే అవమానం జరిందని పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఆదివారం యశోద గార్డెన్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రులు వచ్చే రోడ్డు సైడ్, గార్డెన్లోను భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల్లో కేవలం మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు వైస్‌చైర్మన్ మదన్‌గోపాల్‌లోయ ఫొటోలు మాత్రమే దర్శనమిచ్చాయి. ఎక్కడ కూడా గిరిజన సామాజిక వర్గానికి చెందిన చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ ఫొటో ఫ్లెక్సీలో కనబడకపోవడంతో ప్రమాణ స్వీకారానికి వచ్చిన రైతులు, నాయకులు, ప్రముఖులు చూసి కొంతసేపు చర్చించుకున్నారు. ఉన్నత వర్గానికి చెందిన వైస్ చైర్మన్ (ధనవంతుడు, మర్వాడీ)మదన్ గోపాల్ కావడం వల్లే ఫ్లెక్సీల్లో ఫొటో పెట్టారని, ఈ ఫ్లెక్సీ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నది.

ప్రమాణస్వీకారం గార్డెన్ వద్ద మార్కెట్ చైర్మన్ సుధాకర్ ఫొటో లేకుండా వైస్‌చైర్మన్ ఫొటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

'రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం'

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో 24 గంటల లోపు డబ్బులు జమ అవుతున్నాయని, ఐకేపీ, సివిల్‌సప్లై, గిరిజన కార్పొరేషన్ సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలు, సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ సైతం అందుబాటులో ఉంచామని తెలిపారు.

పాఠశాలల్లో పొంచి ఉన్న ప్రమాదం

గూడూరు, డిసెంబర్8: ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణాలు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అయోధ్యపురం అంగన్‌వాడీ సెంటర్ ఎదుట 10 అడుగుల దూరంలోనే ఉన్న లోతైన సంపునకు మూత లేదు. అభంశుభం తెలియని చిన్నారులు అటుగా వెళ్తే ప్రమాదం పొంచి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడూరులోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వాటర్ ట్యాంకు మెట్లకు సైడ్ రెయిలింగ్ లేదు. ఈ మెట్లపైకి విద్యార్థులు వెళ్లకుండా గేట్ ఏర్పాటు చేసి తాళం వేయాలని, లేకపోతే ఈ ట్యాంకు మెట్ల వల్ల ప్రమాదం పొంచి ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి పాఠశాల్లో మరమ్మతులు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అయోధ్యపురం అంగన్‌వాడీ కేంద్రం ఎదుట మూతలేని సంపు

(ఇన్‌సెట్)గూడూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో రెయిలింగ్ లేని వాటర్‌ట్యాంకు మెట్లు

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న భద్రినారాయణ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రినారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసనకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. విద్యావ్యవస్థలో కీలకంగా ఉంటూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు వెంటనే పేస్కేల్ అమలు చేయాలన్నారు. వారి సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తామన్నారు. రాంజీ, సమగ్రశిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్ణపు సోమయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో 'సమస్యల అధ్యయనం– పార్టీ ఇంటింటి సర్వే'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మిషన్ భగీరథ, కోతుల బెడత వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. శివారు కాలనీలకు ఇంటి నంబర్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ప్రజలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీతారాంనాయక్, సైదులు, మహేందర్, లాలయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

19శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాజన్న

నెల్లికుదురు, డిసెంబర్ 8: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో 19 శాతం తేమ ఉన్నప్పటికీ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుణగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్‌లో చలి తీవ్రత అధికంగా ఉండడం, ఎండ లేకపోవడం వల్ల రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం ఆరడంలేదన్నారు. దీంతో తేమ శాతం అధికంగా ఉంటున్నదని, ఈ నెపంతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కాంటాలు వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు బయాందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఇస్సంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, లక్కాకుల సూరయ్య, జగన్, ముత్తయ్య, ఎడ్ల రాజు, అంతయ్య, సురేశ్ పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చిందని, నేడు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజన్న అన్నారు. ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జరుగుతున్న స్థానిక సమస్యలపై సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లికుదురులోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి కనీసం రూ.50 శాతం మంది రైతులకు కూడా మాఫీ చేయలేదన్నారు. కొందరు రైతుల నుంచి బ్యాంకర్లు డబ్బులు కట్టించుకొని రుణం రెన్యువల్ డబ్బులు నేటికీ జమ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ఎంతో మంది ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని, కానీ ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 8: అయ్యప్పస్వామి కృపకు భక్తులంతా పాత్రులు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం పాటిమీద ఆలయంలో హరిహరపుత్ర అయ్యప్పస్వామి మాలధారులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, మండల అధ్యక్షుడు సంచు సంతోష్ పాల్గొన్నారు.

పూజలు చేసిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

బీఆర్ఎస్ పెద్దవంగర అధ్యక్షురాలిగా విజయశ్రీనివాస్

పెద్దవంగర, డిసెంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ పెద్దవంగర గ్రామ అధ్యక్షురాలిగా నిమ్మల విజయశ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా విజయశ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయశ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎర్రబెల్లి దయాకర్‌రావు, మండల, గ్రామ నాయకుల సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించి, ఎంతో బాధ్యతను అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన పార్టీ నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ..

ఒకరికి తీవ్ర గాయాలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల శివారులో ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గాంధీపురం గ్రామానికి చెందిన చల్లాల యాకయ్య ద్విచక్రవాహనంపై మానుకోటకు బయల్దేరాడు. ఈ క్రమంలో బయ్యారం నుంచి వేగంగా వస్తున్న ఓ ద్విచక్రవాహనం వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాకయ్య తలకు, కాళ్లకు బలంగా గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఏరియా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలి

కేసముద్రం, డిసెంబర్8: రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని ఏఐఎంకేఎస్ జిల్లా నాయకుడు గుజ్జు దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. పోడు పట్టాలకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేయాలన్నారు. బట్టు నాగేశ్వర్‌రావు, ఎస్‌కే తాజ్‌పాషా, అంజయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

గార్ల, డిసెంబర్ 8: కాంగ్రెస్ పార్టీ నాయకుల జోక్యం లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి అల్వాల సత్యవతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రామకృష్ణ, వీరభద్రం, శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సత్యవతి

అమ్మఒడి ఆశ్రమానికి బియ్యం అందజేత

దంతాలపల్లి, డిసెంబర్ 8: మండలంలోని పెద్దముప్పారంలో ఉన్న అమ్మఒడి అనాథ ఆశ్రమానికి ఆదివారం దాత నిత్యావసర సరుకులు అందజేశారు. దాత భాస్కర్, సుభద్ర కుమార్తె సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సాయి రుచిత 25 కిలోల బియ్యం, బ్రెడ్లు, పండ్లు ఆదివారం అందజేశారు. ఆశ్రమంలో వృద్ధులకు తన వంతుగా సాయం అందించానని, సంతోషంగా ఉన్నదని రుచిత తెలిపారు.

కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 8: దేశంలో కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కేజీ రామచందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. పెట్టుబడిదారి విధానంతో దేశంలో ప్రజల శ్రామిక శక్తిని దోచుకుంటున్నారని, శ్రామికవర్గ నాయకత్వంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేరమ, పాయం చిన్నచంద్రన్న, కొత్తపల్లి రవి, వెంకటేశ్వర్లు, పైండ్ల యాకయ్య, పాపారావు, రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కేసముద్రం, డిసెంబర్ 8: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం మండల పరిధిలోని బేరువాడ సమీపంలో జరిగింది. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్సు మానుకోట నుంచి వరంగల్ వెళ్తుండగా, గూడూరు మండలం అప్పరాచుపల్లికి చెందిన మూడు మిగిలేశ్ బైక్‌పై కేసముద్రం నుంచి మానుకోటకు వెళ్తూ ఎదరుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. దీంతో స్వల్ప మిగిలేశ్‌కు గాయా అయ్యాయని, వెంటనే ఏరియా దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

తొర్రూరు, డిసెంబర్ 8: సమాజంలో యువత క్రీడలతో పాటు మంచి ప్రవర్తనపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎస్సై జీ ఉపేందర్ అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని హరిపిరాలలో 14 ఏండ్లుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, స్నేహభావం పెంపొందుతుందన్నారు. ప్రథమ బహుమతిగా రూ.30,016, ద్వితీయ రూ.20,016, తృతీయ బహుమతిగా రూ.10, 016, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా రూ.5016, మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌కు రూ.3016, బెస్ట్ వికెట్ కీపర్‌కు రూ.2516, బెస్ట్ బౌలర్‌కు రూ.516 బహుమతుల